

జానకి డైరీ

ద్విభాష్యం సూరీడు

చదువుతున్న పుస్తకాన్ని మూసి, సీతాపతి రిస్టువాచీ చూచుకున్నాడు. భోంచేసి అరగంట పైగా అయ్యింది. జానకి ఇంకా వంటింట్లోనే ఏవో చప్పుళ్ళు చేస్తోంది. అప్పటికే రెండుసార్లు పిలిచి, విఫలుడయ్యాడు. చప్పుడు కాకుండా వెళ్లి వంటింట్లోకి తొంగి చూచాడు. మహాలక్ష్మి పటంవద్ద ముగ్గులు పెడుతున్న జానకి అతనికి అపర మహాలక్ష్మిలా కనిపించింది.

“జానకీ !” అని మూడోసారి పిలిచాడు.

పిలుపుకు ఉలిక్కిపడ్డ జానకి, వెనక్కి తిరిగి చూచి నుదుటిపై పట్టిన చెమట ముంజేతితో తుడుచుకుంటూ, “వచ్చేస్తున్నానండీ ! ఫైవ్ మోర్ మినిట్స్ ! రేపు శుక్రవారంగదా ! అందుకనే కొంచెం ఆలస్యమయింది. !” అంటూ తిరిగి తన పనిలో మునిగిపోయింది.

సీతాపతి బుర్ర గోక్కున్నాడు. వెంటనే అతనికో వూహ తట్టింది. గిర్రున వెనక్కి తిరిగి, పడక గదిలోకి వెళ్ళాడు. వీణ ఒళ్లో పెట్టుకుని 'విరహగీతి' ఆలాపించటం మొదలెట్టాడు “ఫైవ్ మినిట్స్ !” (అయిదు నిముషాలు) అన్న జానకి, రెండు నిముషాలు కాకుండానే అతని ఎదుట ప్రత్యక్షమయింది. ఆమెను చూచి కూడా చూడనట్లు నటించి, అతను వీణ వాయించుతూనే కూర్చున్నాడు. చేతిలో ఉన్న మంచినీళ్ల కూజా బల్లమీద ఉంచి, అతని కెదురుగా కూర్చుంది జానకి.

“కోపమా ?” అతని ముఖంలోకి జాలిగా చూస్తూ అడిగింది.

సీతాపతి బిర్రబిగుసుకు పోదామని ప్రయత్నించాడు.

“లేదు రేపునాకు సంగీతం మాస్టారు వస్తారు. నన్ను పాడుకోనీ !” అన్నాడు బింకంగా.

జానకి “మరి వెళ్తానయితే !” అంటూ లేవబోయింది. తబ్బిబ్బయిన సీతాపతి, ఒక్కసారిగా, వీణ నాపుచేసి, ఆమె చెంగును పట్టుకున్నాడు. సిగ్గుతో ఆమె వెనుకకు చూచింది.

“నిన్నటిపాట ఇంకొకసారి వినిపించవా ?” అంటూ వీణ చేతికిచ్చి, మంచంమీద కూర్చున్నాడు.

“నిన్నటి పాట” అనుకుని, గుర్తుకు తెచ్చుకుని, ఆ పాటలో లీనమై, పాట పూర్తిచేసి, “ఎలా ఉంది ? నిన్నటిలా వచ్చిందా ?” అంటూ మంచంవైపు చూచింది. అప్పటికే సుఖ నిద్రలో నున్న సీతాపతిని చూచి, తన పాట అతనికి లాలిపాట అయినందుకు ఆమె నవ్వుకుంది వీణను వారగా పెట్టి మంచం పక్కనున్న కిటికీ చెంతకు వెళ్లి కూర్చుంది. 'నైట్ క్వీన్' తన ప్రభావాన్ని చూపిస్తూ సువాసనలు వెదజల్లుతోంది. బయట వెన్నెల పిండారబోసినట్లుంది. జానకి తన చూపులను చంద్రుని మీంచి, సీతాపతి మీదకు మళ్లించింది. చంద్రుని వెండి వర్షంలో, అమాయకంగా నిద్రిస్తున్న సీతాపతిలో అనాడామెకు క్రొత్త అందం కనుపించింది—

ఆ ప్రశాంత వాతావరణంలో ఆమె మనస్సు గతంలోకి చొచ్చుకొని పోయింది. .

....కాలేజీ రోజుల్లో తాను చేయబోయిన పొరపాటును భగవంతుడు క్షమిస్తాడని కాని, తనకు ఇంత మంచి వ్యక్తిని భర్తగా ప్రసాదిస్తాడని కాని, ఆమె ఎన్నడూ వూహించలేదు— సీతాపతి— తనపట్ల నిజంగా సీతాపతే ! !

....చప్పుడు కాకుండా వెళ్లి, బీరువాన, తెరిచి, చీరల మధ్య ఉన్న పాతడైరీని తీసికొని

తన మంచంవద్దకు వెళ్ళింది. గదిలో లైటు ఆర్పివేసి, మంచం దగ్గరగానున్న టేబుల్ లైట్ వేసుకుంది. చేతిలో నున్న డైరీకేసి చూచుకుంటూ, మంచంపై వాలింది.

డైరీ — డైరీ మనస్సుకు ప్రతిబింబం. ఆమె ఎన్నోసార్లు ఆ డైరీని చించి తగులబెట్టా లనుకున్నా, ఏదో మనోశక్తి ఆమె నాపుచేసేది. ఈసారి తప్పకుండా చించుదామనుకుంటూ ఎప్పటి కప్పుడే వాయిదావేస్తూ వచ్చింది. డైరీలో పేజీలు తిప్పుతున్న ఆమె చేతులు ఒక పేజీ దగ్గర ఆగిపోయాయి — ఆవేశపూరిత హృదయంతో అలా ఎన్ని పేజీలు చదివిందో, ఎప్పుడు నిద్రా దేవత వడిలోకి జారిపోయిందో.... మెలకువ వచ్చే సరికి మాత్రం అలారమ్ టైమ్‌పీస్ 'గణగణ' లాడుతోంది.

జానకి ఉలిక్కిపడి లేచింది. అప్పుడే స్నానం చేసి వస్తున్న సీతాపతి ఆమెను చూచి చిన్నగా నవ్వుతూ, "ఏమైనా పీడకల వచ్చిందా ? అంత కంగారుగా లేచావేం ?" అన్నాడు.

"ఏమీలేదు. మీ రెంతసేపయి లేచారోనని భయపడ్డాను." అంది జానకి తత్తరపాటును సవరించుకుంటూ.

"ఆ మాత్రం దానికే అంత భయపడాలా జానకీ ? ఈ రోజు ఆఫీసుకు త్వరగా వెళ్ళాలి ! నిన్ను లేపడం ఇష్టంలేక "స్టవ్" కూడా అంటించుకున్నాను. మిగతాపని పూర్తిచేసి కాస్త కాఫీ పట్టుకువస్తావా ?" అంటూ పక్కగది లోకి వెళ్ళిపోయాడు. ప్రక్కమీదనున్న డైరీ చూచి, ఏమి చేయాలో తెలియక, ఎదురుగా నున్న పుస్తకాల అరలో కుక్కేసి, వంటింట్లోకి పరుగెత్తింది జానకి

కాఫీతో తిరిగి వచ్చేసరికి, బూటుకూడా వేసుకొని, సిద్ధంగా ఉన్న సీతాపతి అద్దంలో చూస్తూ టై సవరించుకుంటున్నాడు. "గుడ్ !" అంటూ కాఫీ తీసుకు తాగేసి, బుక్ షెల్ఫు వద్దకు వెళ్ళాడు.

జానకి గుండెల్లో రాయిపడింది.

పరధ్యానంగా పుస్తకం అరలో నుంచి కొన్ని పుస్తకాలు తీసుకున్న సీతాపతి, వాచివైపు చూచు కొని "టైమయింది. మరివేస్తా జానకీ !" అంటూ మేడమెట్లు దిగాడు.

ఒక్క గెంతులో జానకి పుస్తకాల అరవద్దకు వెళ్ళింది. 'డైరీ' సీతాపతి తీసుకెళ్ళిపోయాడు. ఆమె కళ్ళు చిమ్మ చీకట్లు కమ్మాయి. ఆ నాటి అతని ప్రవర్తన ఆమెకు ఎందుకో వింతగా కనుపించింది. ఆమె డైరీని అతడు కావాలని తీసుకు వెళ్ళాడేమోనని భయపడింది— డైరీ— చదివితే!. ...

కారుతున్న కన్నీళ్ళను తుడుచుకుంటూ, మంచంమీద కూలబడింది. ప్రశాంతంగా జరుగు తున్న తన జీవితంలో తానే నిప్పుపెట్టుకున్నట్ల యింది. పాడు డైరీని తగులబెట్టైనా ఉండ వలసింది. డైరీలోని అతిముఖ్యమైన పేజీలోని విషయం అతడు చూస్తే ఇంకేమైనా ఉందా ! ఆ విషయం ఆమెకు గుర్తుకు వచ్చింది.

—ఆ నాడు ప్రభాత సమయం— అలారమ్ మ్రోగగానే చదువుకుందామనిలేచి టేబుల్ లైట్ వెలిగించింది— దూరాన్నుంచి పాటసన్నగా వినిపిస్తోంది. చదువుదామని తీసుకున్న పుస్తకం చేయిజారిపోయింది. మనసు పాటవైపు మొగ్గింది తనకు తెలియకుండానే కాళ్ళు గదిదాటి బయ టకు వచ్చేశాయి. అలాగని ఆమెకా గానం క్రొత్త గాదు. తనను మైమరపించే శక్తి ఆ పాటలో ఉందో, లేక, 'మధుసూధనరావు'కే ఉందో ఆమెకు తెలియదు. దూరాన్న కనుపిస్తున్న మధుసూదనరావు ఆమె కన్నులకు 'మధుసూద నుడు'లా కనుపించాడు. కాలేజీ ఆటస్థలంలో చివ్వరగా ఉన్న చెట్టుక్రింద భూపాల్‌రాగాన్ని అతి మనోహరంగా ఆలాపిస్తున్నాడు. హస్తాద్రిని చేరు కుంటున్న చందమామ నిశ్చేష్టుడై అతని గానాన్ని వింటున్నాడు. తను మెల్లిగా వెళ్ళి ప్రక్కన నిలబడింది. అతను వులిక్కిపడి పాట నాపుచేసి "అరే ! ఇలా వంటరిగా వచ్చావేం జానకీ ?" అన్నాడు. తనకు ఏమని మాట్లాడాలో తెలియ లేదు. మవునంగా వెళ్ళి అతనికి ఎదురుగా కూర్చుంది. ఒక్కక్షణం నిశ్శబ్దం రాజ్యం చేసింది —జానకి గొంతు సవరించుకొంది.

"ఆ నాడు సంగీత సభ— నీగానం— నన్ను పిచ్చిదాన్నిగా చేసింది. సంగీత మూర్తి వయిన నీవే నా జీవితాధారం కావాలనుకొన్నాను. తరువాత ఎన్నిసార్లు నిన్ను కలుసుకున్నా, ఎంతసేపు నీతో మాట్లాడినా నీ వింత ప్రవర్తనను చూచి నీతో ఈవిషయం చెప్పడానికి భయపడేదాన్ని. ఆ సమయం ఇప్పుడు వచ్చిందని సంతోషిస్తున్నాను." అని తన మనోభావాన్ని వ్యక్త పరచింది. మధు సూదనరావు ఉలిక్కిపడ్డాడు. అతని ముఖం వెలవెల బోయింది. దీర్ఘంగా రెండు నిముషాల పాటు క్రిందకు చూస్తూ ఏదో ఆలోచించి, తడ బడుతూ అన్నాడు. "జీవితం అంతకీ ముఖ్య మయిన ఈ విషయం నిర్ణయించుకోడానికి నీవు కొంత గడువు ఇవ్వాలి. సాయంత్రం ఆరు గంటల కల్లా గాంధీ పార్కులో మళ్ళీ కలుసుకుందాం." తను నిశ్చేష్టురాలయింది. మధుసూదనరావు ప్రవర్తన తన మనసును కలవర పరచింది. అతనితో ఇంకేమీ మాట్లాడలేక పోయింది. అప్రయత్నంగా, ఇద్దరూ హాస్టల్ వైపు నడిచి పోయారు. ఆనాటి సాయంత్రం పార్కులో జరిగిన సంఘటన— నాటినుండి డైరీ రాయ డమే మానుకుంది—

—జానకి బరువుగా నిట్టూర్చింది.

—పార్కులో జరిగిన సంఘటన— మిగిలిన విషయాలూ కూడా రాసి ఉంటే, ఈనాడింత కలవరపడవలసి ఉండేదికాదేమో ! ఇంతకూ తను భయపడ్డమేకాని, సీతాపతి డైరీ ఏ ఉద్దేశ్యంతో తీసుకెళ్ళాడో-- ఇతరుల ఉత్తరాలను, డైరీలను చదివే అలవాటు సీతాపతికిలేదు— అయినా తన డైరీయేకదా నని చొరవచేసి చదివితే ?—

—ఏమో ! విధికృతాన్ని మార్చడం ఎవ్వరికీ చేతకాదు. తాను అదృష్టవంతురాలైతే సరేసరి. లేకపోతే

* * *

అప్పటికే రెండుసార్లు మేనేజరుతో ఘర్షణ పడ్డ సీతాపతి, మూడవసారి మేనేజరుగారు పిలిచారనేసరికి మండి పడ్డాడు. చేసేదిలేక కావల సిన ఫైలు తీసుకొని మేనేజర్ రూమ్‌లోకి వెళ్ళాడు. ఎవరో చేసిన తప్పును తనపై రుద్ద డానికి ప్రయత్నిస్తున్న మేనేజర్‌కి ఎలా సమా ధాన మివ్వాలో అర్థంకాక తికమక పడుతున్నాడు. ఇంతలో టెలిఫోన్ గణగణ మ్రోగింది. రిసీవర్ని ఎత్తి, 'హలో' అన్న మేనేజరు 'సీతాపతి కావాలా ?. ఒక్క నిముషం !' అంటూ సీతాపతి కందిచ్చాడు. అవతల మాట్లాడే వ్యక్తికి మేనే జర్ ఎదురుగుండా ఎలా సమాధానం ఇవ్వాలో తెలియలేదు. సీతాపతి ముఖం కందగడ్డలాగ యింది. 'ఆలస్యమయింది క్షమించండి పంపించే స్తాను !' అంటూ ఫోన్ పెట్టేశాడు. తప్పు దొరి కితే చాలు పట్టుకుందామని చూస్తున్న మేనేజరు "ఆఫీసు విషయమా ?" అంటూ సీతాపతి వైపు చూచాడు. సీతాపతి కోపాన్ని ఆపుకోలేక పోయాడు. "కాదు, స్వవిషయం! పూర్తిగా నావిషయం" అంటూ చరచరా బయటకు వచ్చేశాడు.

ఎప్పుడూ శాంతమూర్తిలా కనుపించే సీతాపతి, కోపంగా ఏదో రాసుకుపోతూంటే, డిపార్టు మెంటులోని వాళ్ళంతా కళ్ళప్పగించి చూస్తున్నారు. తను వ్రాసిన చీటిని మడతపెట్టి ప్యూనును పిలిచాడు సీతాపతి. 'ఇంటికెళ్ళి అమ్మగారి కిచ్చెయ్యి.' అంటూ చీటి అతని చేతికిచ్చాడు. 'టైమప్పుడే రెండయిపోతోంది. ఈ పూట భోజనానికి రానని చెప్పు.' అన్నాడు చేతివాచి చూసుకుంటూ.

* * *

రోజూ పన్నెండు గంటలకే భోజనానికి వచ్చే సీతాపతి ఆ రోజున మధ్యాహ్నం రెండు గంట లైనా రాలేదు. జానకి దుఃఖాన్ని ఆపుకోలేక పోయింది. భారంగా నిట్టూర్చి మంచంమీద కూలబడింది. ఇంతలో మేడ మెట్లమీద చప్పు డయేసరికి, కొంచెం ముఖకవళికలు మార్చుకొని తలుపు తెరుద్దామని హాలులోకి వెళ్ళింది. సీతాపతి బదులు ఆఫీసు ప్యూను ఎదురయేసరికి భారంగా తలుపు తీసింది. గబాలున అతని చేతిలో చీటి లాక్కుంది. అతడు చెప్పేది పూర్తిగా వినకుండానే పడక గదిలోకి వెళ్ళి, చీటి ఆతురతగా విప్పింది.

"జానకీ ! పొరపాటు చేశావు. నీవు చేసిన పనికి మేనేజర్ ఎదురుగా అవమానం పొందవలసి వచ్చింది. మొన్న ననగా చెప్పాను ఆ ఫాన్సీ స్టోర్స్ వాడికి డబ్బు చెల్లించమని. ఇంతవరకూ నీ వెందు కియ్యలేదో అర్థం కావటంలేదు. వెంటనే వెళ్ళి డబ్బు చెల్లించు !"

జానకి కంటి వెంట గిరుక్కుని నీళ్ళు తిరి గాయి. అయితే సీతాపతి డైరీ చదివాడన్నమాట!!! సీతాపతి డైరీ చదివి తనను నిజంగా అపార్థం చేసుకుంటే తిరిగి అతని మనసెలా మార్చాలో అర్థం కాలేదు. మెరపులా ఒక ఆలోచన తట్టింది తాను ఒక కథలో వ్రాసిన సన్నివేశాలను ఆ డైరీలో వ్రాసుకుందంటే నమ్ముతాడేమో ? హృదయంలో చెలరేగుతున్న పెనుతుఫాను ఒక్కసారిగా తగ్గి పోయింది. తాను కాపురానికి వచ్చిన తొలి రోజుల్లోనే, తనకూ సీతాపతికీ మధ్య జరిగే తీయని సంభాషణల్లోనే, తన పొరపాటును అతనితో చెప్పి ఉంటే సీతాపతి మనసారా తనను క్షమించి ఉండేవాడు. ఆ నాడు నిజాన్ని అతని నుండి కప్పి పుచ్చింది కనుకనే ఈనాడింత కలవర పడవలసి వచ్చింది. మనసు ప్రశాంతత నవలంబించింది. ఫాన్సీస్టోర్స్‌లో డబ్బు చెల్లించి, ఇంటికి వచ్చి

38 వ పేజీ చూడండి

బంగళా [illegible] రానేలేదు. ఫోనైనా ఎన్నడూ చెయ్యలేదు. రాబిన్‌స్టైన్‌తో వారికి ఏ విధమైన సంబంధం లేనేలేదు" అని ఉద్ఘాటించాడు.

మళ్ళీ మా కథ చుట్టు తిరిగి మొదటి కొచ్చింది.

రాబిన్‌స్టైన్ 'ఆడ స్నేహితు'లను తిరిగి కలుసుకుని ప్రశ్నించడం ప్రారంభించాము.

జాక్ రోజర్స్ కాలిఫోర్నియాలో కనబడింది. అతనిని గురించిన వివరాలేమీ తనకు తెలియవనీ, కుతూహలమూలేదనీ, తనకు ఆ గత జీవితాన్ని స్ఫురణకు తేవద్దనీ ఆమె చెప్పింది.

* * *

ఒక పొట్టి మనిషివచ్చి జిగురు 'టేపు' చుక్కల మందు (కంటిమందు) కొన్నాడని — లెక్సింటన్ 49 లో ఉన్న ఒక షాపతను చెప్పాడు.

ఆ వ్యక్తి కొన్న టేపు హతుని మరణానికి ఉపయోగపడిన టేపు ఒకటే కొలతలు, ఆకారం ఉన్నంత మాత్రాన్న అతనే హత్య చేశాడని చెప్పలేం కదా! పైగా ఆ షాపువాడు ఆ పొట్టివాణ్ణి మళ్ళీ ఎన్నడూ చూడలేదట! న్యూయార్క్‌లోవున్న కొన్ని మిలియన్ల జనాభాలోఉన్న పొట్టి వాళ్ళలో మనకు కావలసిన పొట్టివాణ్ణి ఎంచాలి అనే విషయం తల్చుకునేసరికి నడుం విరిగిపోయింది.

"రాబిన్‌స్టైన్‌కి ఏమైనా మందు ప్రయోగం చేశారా?" అని ఆ షాపువాడు అడిగాడు. అది ఒక పాయింటే!! డాక్టర్ రిపోర్టు మేమనుకున్నట్టుగా లేదు. ఇంత జగజెట్టీ అయిన రాబిన్‌స్టైన్ని అసలు ఎలా చంపగలిగారా అని మేం ఆశ్చర్యపడ్డాము.

చాలా గొప్పరోజైన ఫిబ్రవరి 14 వ తేదీ మాకూ గొప్ప రోజు అయ్యింది. పత్రికా ప్రతినిధులకు, పత్రికాధికారులకు మేమంటే చులకన భావం పుట్టి, అసలీ కేసు కావాలనే మేము కప్పి వుచ్చుతున్నామని తెగేసి ఉద్ఘాటించారు. ప్రచురించారు. మేం పడ్డపాట్లు, నిద్రలేక తిరిగిన తిరుగుడు చికాకుపడి పిచ్చెత్తినట్టు తిరిగిన తిరుగుడు, భంగపడి నొచ్చుకున్న వైనాలు ఇవన్నీ మాలో మాకు తెలుసుగాని, పరాయి వాళ్ళకి ఎలా తెలుస్తుంది. వాళ్ళవల్ల జనం మామీద విరుచుకురపడ్డారు. "మమ్మల్ని విసిగించకండి. మేము చాలా గొడవల్లో ఉన్నాము" అనడం తప్ప మేమేవిూ సమాధానాలు చెప్పలేకపోయాము.

అంతుదొరకని హత్య

ఉన్నట్టుండి ఆశాజ్యోతి నీలం కాంతులతో మాకు కన్పించింది. ఇహ ఈ కేసు పరిష్కారానికి వచ్చినట్టే అని ఆనందించాము.

హెర్మన్‌స్కాల్ట్జ అనే అతను తనకై తానే ఒక సాక్ష్యం పట్టుకు వచ్చాడు. అతను చెప్పిన కథనం వల్ల అనుమానం తనమీదకే వచ్చేలావుంది. అతను తనీ కేసు పరిష్కారం చేసేవాడిలా ఆనందించాడు.

లియోసైన్ (ఒక రకం కారు) ని అద్దెకు తోలేవాడిననీ, అదిగాక, ఎవరెవరో మనుష్యులు కనబడని వారి ఆజ్ఞలను పాటించి, మనుష్యులను ఎత్తుకుపోవడమే వ్యాపారంగా పెట్టుకున్నవారికి అండగా కూడా ఉన్నాననీ, స్కాల్ట్జ మాతో చెప్పి, నిరూపించుకోడానికి తన మందిరానికి తీసుకువెళ్ళి — జిగురు టేపులు వాటంతటవిగా పైకొచ్చే కత్తులూ, వాకులూ, తుపాకులు, తాళ్ళూ అవన్నీ చూపించాడు.

ఇవన్నీ మాకు ఆశ్చర్యంగా కనుపించాయి. ఆ జిగురు టేపు వగైరాలన్నీ రాబిన్‌స్టైన్ హత్యకు ఉపయోగించిన వాటిలాగానే ఉన్నాయి. అంతమాత్రం చేత హంతకుడు దొరికినట్టు కాదుగదా! స్కాల్ట్జని చూస్తే హత్యలుచేసే దిట్టలా కనుపించలేదు. కొన్ని వారాలు గడిచాక, "బహుశా మా ముఠాలో ఎవరైనా ఈ హత్య చేసి ఉండవచ్చు" అన్నాడతను.

"తొందరగా చెయ్యడంవల్ల తొందరపాటు కనుపిస్తోంది. ఏమ్టి? నేనా? బాబోయ్! నేనేపాపం ఎరుగనండోయ్! నన్ను నమ్మండి. నేను రాబిన్‌స్టైన్‌ని హత్య చెయ్యలేదు. అందుకు నాకు సాక్ష్యంకూడా ఉంది" అంటూ నానాగోలా చేశాడు.

అతనే చేసినా, హత్యా సమయంలో అతను మరొకచోట ఉన్నట్టు ప్రబల సాక్ష్యం ఉంది.

మేము వెంటనే అతన్ని అరెస్టుచేసి, 25000 డాలర్ల జామీనుమీద వదులుతామని చెప్పాము. (బహుశా అతనంత ధనం తేలేడని వూహించి.) చివరికి అతను మాతో ఏమీ మాట్లాడలేదు. ఏ విషయం నోరెత్తి చెప్పనేలేదు. అతనికి సంబంధించిన వారైనా రంగంలోకి వస్తారేమో అని ఎదురు చూశాము.

ఎవ్వరూ రంగంలోకి రాలేదు.

డిశంబరు 25 వ తేదీన దిన పత్రికలవారికి మరో సంబరంవంటి విషయం దొరికింది.

రాబిన్‌స్టైన్ ఇంటికి కాపలా చాలా రోజులు ఉంచి, చివరికి తీసేశాము. నికరంగా మేము కాపలా తీసేశాక, అతని ఇంటిమీద ఎవరో దాడి చేశారు. రాబిన్‌స్టైన్ గదిలో ఎవరో ఒక వ్యక్తి జొరపడి, అతని పడకగదిలో జొరపడ్డాడు. అది అర్ధరాత్రి. ఆ వచ్చినది దొంగా? లేక హంతకుడా? లేక హంతకురాలా? ఆమెకు లేక అతనికి ఆ ఇంట్లో కావలిసిన దేమిటి?

ఆ ఆగంతకుడు (లేక—కురాలు) ఎవరో అంతు చిక్కకుండా నేర్పుగా తప్పించుకున్నాడు.

1955 మే 19 వ తేదీనాడు స్టాన్లీ—టి—స్టాన్లీ తన రూములో చనిపోయి ఉన్నవాడ కూడా మే మింకా ఆ కేసును పరిశోధిస్తూనే ఉన్నాము. అతని చావు గుండె ఆగడంవల్ల సంభవించిందని డాక్టరు తేల్చాడు. అతను చాలా పిరికిగుండె వాడని ధృవపడింది. ఈ కేసు మొత్తమంతా కొరకరాని కొయ్యగా తయారయ్యింది.

ఈ విషయం జరిగి పద్దెనిమిది నెలలయినా కేసు మొదటి స్థితిలోనే ఉంది. ఇంతమటుకు తేలనే తేలలేదు. కనుక చదువరీ—నువ్వీ హత్యాకాండని పరిశోధించి, లక్షాధికారి, ప్రేమింపబడని ప్రేమికుడు సెర్జ్ రాబిన్‌స్టైన్ని చంపిన వ్యక్తిని కనుక్కున్నట్లయితే 25,000 డాలర్లు నీకు బహుమతి లభిస్తుంది.

రాబిన్‌స్టైన్ సాంవత్సరికంనాడు అమెరికాలో వున్న దిన పత్రికలన్నీ అతన్ని గురించి ఒక చిన్న కథని ప్రచురించాయి. స్టెల్లా రాబిన్‌స్టైన్ 'పితృదేవతల రోజు'న ప్రఖ్యాత అపరాధ పరిశోధకులం అని గర్వపడేవారినందర్నీ, తన స్నేహితులను కొందర్నీ ఆ బంగళాలో సమావేశ పరచింది.

అక్కడకు హాజరైన వారియందు (ఆమెకు గల) నమ్మకంతో—రాబిన్‌స్టైన్ హత్య సందర్భంలో (హతుని మైమరపించి, మైమరచిన) అనుమానితుల పేర్లు నాలుగు తెల్పబడ్డాయనీ, అదేగాక లండన్‌లో ఒక 'చిరునామా' కూడా తెలియజెయ్యబడిందని ఒక దిన పత్రిక ప్రకటించింది. ★

జానకి డైరీ

23 వ పేజీ తరువాయి

కలం కాగితం తీసుకుని వ్రాయండం మొదలు పెట్టింది—

సాయంత్రం అయిదున్నర గంటలయేసరికి ఆఫీసు వాతావరణం ప్రశాంతత నవలంబించింది. తన డిపార్టుమెంటులో ఒకళ్ళిద్దరు తప్ప ఎంతో మందిలేరు. మీదనున్న ఫేను చల్లగాలి నిస్తోంది. తీక్షణంగా ఏదో ఫైలు తిరగేస్తున్న సీతాపతి భుజంపై ఎవరో తట్టారు. పైకి చూచిన సీతాపతి ఆశ్చర్యంగా లేచి నించున్నాడు.

"అయామ్ సారీ సీతాపతి! అనవసరంగా [illegible]కు కోపం తెప్పించాను. తప్పు నీదికాదని తెలి[illegible]ంది. నిన్ననవసరంగా అన్నందుకు చాలా బాధ[illegible]డ్డాను. మరోలా అనుకోక" అన్నాడు మేనేజర్ [illegible]వ్వుతూ.

సీతాపతి పరమానంద భరితుడయ్యాడు. [illegible]నేజరు తనంత తాను వచ్చి అలా అంటాడని కలలోకూడా అనుకోలేదు. ఆయనకు తిరిగి ఏదో సమాధానం ఇద్దామనుకుంటూండగానే మేనేజర్ వెళ్ళి పోయాడు. అంతవరకు చిరాకుగా నున్న సీతాపతి మనసు ఒక్కసారిగా తేలిక పడింది. తప్పు తనది కాకపోయినా, మేనేజర్‌తో అనవసరంగా ఘర్షణ పడవలసి వచ్చినందుకు ఎందుకో అతని మనసు పాడయింది. తాను అంతకోపం తెచ్చుకోవలసిన పనిలేదు కూడాను. ఏదో పొరపాటు బడ్డాడు మేనేజరు. తనకంటె పై అధికారి కనుక పిలిచి అడిగాడు. తన పొరపాటును తెలుసుకున్నాక, తనంత తాను వచ్చి ఒప్పుకున్నాడు. తన అమాయకత్వం వలన తెలివితక్కువ తనం వలన సీతాపతే అనవసరపు కోపానికి దాసుడై పోయాడు.

తను కోపంగా మేనేజరు రూమ్ నుండి బయటకు వచ్చి చీటీ వ్రాస్తున్నప్పుడు డిపార్టుమెంటులోని వాళ్లంతా తనవైపే కళ్లప్పగించి చూచారు. ఆ దృశ్యం గుర్తుకు వచ్చేసరికి సీతాపతి సిగ్గుపడిపోయాడు. తనకు కోపం అంటే ఎలాగుంటుందో తెలియందని ఎన్నిసార్లో, ఎందరితోనో చెప్పేవాడు. అతని గురించి అందరూ అలాగే చెప్పుకునేవారు కూడాను. తనకు అంత కోపం వచ్చిందంటే తానే నమ్మలేక పోయాడు. జానకికి వ్రాసిన ఉత్తరం జ్ఞాపకం వచ్చింది. తాను భోజనానికి వెళ్లలేకపోయినందుకే జానకి ఎంతో బాధపడుతూ ఉంటుంది. బహుశా ఆమె కూడా భోంచేసి ఉండదు. అలాంటి సమయంలో అంత కఠినమైన ఉత్తరం ఆమెకు వ్రాస్తే ఆమె ఎంత బాధపడి ఉంటుందో! ఆ చీటిలో 'ప్రియమైన జానకీ!' అనైనా వ్రాయలేక పోయాడు. ఆఫీసులో కలిగిన చిరాకు జానకి మీద చూపించటం తన మూర్ఖత్వాన్ని వెల్లడి

చేస్తోంది. మరపు ఎవరికైనా వస్తుంది. పాడు మనిషి ! ఆ ఫాన్సీస్టోర్స్‌వాడు ఆఫీసుకే ఫోన్ చేయాలా ? రెండు రోజు లాలస్యమైతే మాత్రం తనను నమ్మలేడా ! జానకిపై తనకంత కోపం రప్పించడానికి వాడే కారణం. అతిసున్నితమైన జానకి హృదయం ఎంతలా కలవరపడుతోందో ? తను వెంటనే వెళ్లి ఆమెను క్షమార్పణ కోసం వేడుకోవాలి !

కలవరపడుతున్న హృదయంలో తన కెదురుగా మన్న ఫైలు మూసి కుర్చీలోంచి లేచాడు సీతాపతి. ఆఫీసు నుండి బయటకు పోతున్న మానేజర్ సీతాపతివైపు చూచాడు. "నిన్ననేవో పుస్తకాలు తెమ్మన్నాను. తెచ్చావా సీతాపతి !"

"ఓ ! అయామ్ సారీసర్ ! ఇవ్వడం మరచాను. ఇదుగో" అంటూ తన డ్రాయర్‌లోంచి కొన్ని పుస్తకాలు బయటకు తీసి మేనేజర్ చేతిలో పెట్టాడు. ఒక్కొక్క పుస్తకాన్నే విడివిడిగా చూస్తున్న మేనేజరు, "నీ డైరీ కూడా నాకిచ్చేస్తున్నావే !" అంటూ ఒక పాతడైరీ తీసి అతని టేబుల్‌మీద ఉంచాడు. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ సీతాపతి, "థాంక్యూ, సర్ !" అంటూ ఆ డైరీ తీసికొని తన డ్రాయర్‌లో ఉంచేసుకున్నాడు. "థాంక్యూ సీతాపతీ !" అంటూ మేనేజరు పుస్తకాలు తీసుకుని వెళ్లిపోయాడు.

సీతాపతి గుండెలు దడదడా కొట్టుకున్నాయి. డైరీని బయటకు తీసి ఒక్కసారి చూచాడు. మళ్లీ వెంటనే డ్రాయిర్లో పెట్టేశాడు. ఎంత పొరపాటు జరిగింది ! పాపం జానకి ఎంత కలవరపడిపోతోందో ! ఏ వస్తువును తను తిరిగి చూడకూడదనుకున్నాడో, అదే తన కళ్ళెదుట స్వేచ్ఛగా కనుపిస్తుంది — క్షమించరాని పొరపాటు చేశాడు.

'పొరపాటు' జానకిదికాదు. తనదే ! కుమిలి కృశించిపోతున్న జానకి హృదయాన్ని శాంత పరచాలంటే తనేమి చేయాలో అర్థం కాలేదు. తను డైరీ తీసుకు వచ్చేసినట్లు ఆమెకు తెలియదేమో! తెలియకుండా ఎలా ఉంటుంది ? పాపం ముందు రాత్రి చదివి పొరపాటుగా ఆ అరలో పెట్టి ఉంటుంది. అందుకనే తను పుస్తకాలకోసం అర దగ్గరకు వెళ్ళేసరికి కంగారు పడింది కూడా ఇంటివద్ద తప్పకుండా జానకి బాధపడుతూ ఉంటుంది. ఆమె మనసు శాంతింప జేయాలంటే ఒకటే మార్గం. తానిన్నాళ్లు దాచి ఉంచిన విషయాన్ని ఆమెకు చెప్పేయాలి ! అవును. అంతే— పెళ్లయిన నాటినుండి ఇంతవరకు ఆమెనొక కఠినమైన మాటకూడా అని యెరుగను. తన పరుషమైన వాక్యాలు చదువుకుని ఆమె ఎంత బాధపడి ఉంటుందో ! ఆమెనెలా లాలించాలో ఆలోచించి, కలం, కాగితం తీసి వ్రాయడం మొదలుపెట్టాడు.

ఉత్తరాన్ని పూర్తిచేసి మడత పెడుతుండగా ఆఫీసు గడియారం ఆరు గంటలూ కొట్టేసింది. మనసు కొంచెం శాంత పడింది. ఫైల్సు అన్నింటినీ డ్రాయర్‌లో పెట్టి, డైరీతీసుకొని, బయల్దేరాడు.

*　　　*　　　*

చప్పుడు కాకుండా మేడమెట్లు ఎక్కిన సీతాపతి హాలు తలుపు తెరచి ఉండడం, హాలులో జానకి లేకపోవడం చూచి కంగారు పడ్డాడు. మెల్లిగా వెళ్లి పడకగదిలోకి తొంగి చూచాడు. ఒక్క క్షణం అలాగే నిలబడి పోయాడు— సీతాపతి పటాన్ని బల్లమీద ఉంచి మవునంగా కూర్చుంది జానకి— ఆమె కళ్లవెంట నీళ్లు చెక్కిళ్ల మీదుగా ఆతనికి వ్రాసిఉంచిన ఉత్తరంపై పడుతున్నాయి. ఆమె అవస్థను పూర్తిగా అర్థం చేసుకున్న సీతాపతి గుండె చెరువయ్యింది. 'జానకీ ! అని గట్టిగా పిలుద్దామనుకున్నాడు. నోరు పెగల్లేదు. కాని తన చెయ్యి తలుపుపై శబ్దం చేసింది. అలజడికి ఉలిక్కిపడ్డ జానకి కళ్లనీళ్లు తుడుచుకుంటూ వెనక్కు తిరిగి చూచింది. అమాయకంగా గుమ్మం వద్ద నిలబడ్డ సీతాపతిని చూచి నిశ్చేష్టురాలయింది. అప్రయత్నంగా లేచి నిలబడింది. ఆమె కళ్లల్లోకి చూస్తూ సీతాపతి ఆమె వద్దకు వెళ్లాడు. చేతిలో నున్న ఉత్తరాన్ని ఆమె చేతిలో పెట్టాడు. ఆశ్చర్యంతో జానకి ఆ ఉత్తరాన్ని అందుకుంది. బల్లపై తను ఉంచిన ఉత్తరాన్ని కళ్లతో అతనికి చూపించి, మవునంగా హాలులోకి వెళ్లిపోయింది. అనుకోకుండానే సీతాపతి కుర్చీలో కూలబడ్డాడు.

హాలులోకి వెళ్లిన జానకి సీతాపతి వ్రాసిన ఉత్తరాన్ని వణకుతున్న చేతుల్తో విప్పింది.

"ప్రియురాలు జానకిని నీపతి ఆశీర్వదించి వ్రాయునది—జానకీ! నీ హృదయాన్ని ఎంతగానో

రాజు:— నువ్వు యిన్ని పుస్తకాలు కొంటావ్? ఎందుకేనా పనికొస్తాయా?

రావు — ఆహా! పత్రికలన్నీ వీశెలెక్కనా, పుస్తకాలన్నీ పేజీలెక్కనా అమ్మేయడానికి పనికొస్తాయి.

జగన్ (ఉప్పూరు)

హింసించిననే నొక అమూల్యమైన వాగ్దానాన్ని త్రోసిపుచ్చాను. ఇంతవరకు ఆ వాగ్దానం గురించి చెప్పనవసరం లేకపోయింది. ఇప్పుడు చెప్పకపోతే నా మనసుకు శాంతి కల్గదు.

నీవు కాపరానికివచ్చి, అప్పటికి పదిహేను రోజులు కూడా పూర్తిగా అయిఉండదు. ఆఫీసు అంతకీ ఒక్కడే నాకు స్నేహితుడుగా ఉండేవాడు. అతనిపేరు గోపాలరావు. నేను ఆఫీసులో చేరిన దగ్గరనుండీ మా ఇద్దరి మధ్యా చాలా విషయాల్లో పోలికలుండడం మూలంగా ఇద్దరం చాలా స్నేహంగా ఉండేవాళ్లం. ఒకనాడు హోటల్లో ఇద్దరం కబుర్లు చెప్పుకుంటున్నాం. తన కాలేజీ జీవితంలోని అనుభవాలను చెప్పుకు పోతున్నాడు గోపాలరావు. జానకి అనే అమ్మాయి, మధుసూదనరావు అనే అబ్బాయి ప్రేమించుకున్నారని, మరీ దారుణంగా కనుపించేవాళ్ల ప్రవర్తనను చూచి కాలేజీ విద్యార్థులంతా అలజడి చేశారనీ, అలజడి చేసిన విద్యార్థులను కొందర్ని ప్రిన్సిపాల్ గారు డిస్మిస్ చేశారనీ అతడు చెప్పుకుపోతోంటే ఎందుకో నాలో అనవసరపు అనుమానం కలిగింది. ఎవరా జానకి, ఏ సంవత్సరాల్లో చదివింది, ఏవూరి అమ్మాయి అని అంతా ఆరాతీశాను. నా అనుమానం నిజమైపోయింది.

సంగీతం కూడా బాగా వచ్చునని గోపాలరావు చెప్పడంతోనే నీవే ఆ జానకివని తెలుసుకొని తెల్లబోయాను. నా ముఖ కవళికలను చూచిన గోపాలరావు ఇంక అంతటితో ఆ విషయం చాలించాడు. నా అనుమానాన్ని తీర్చుకుందుకు ఎన్ని ప్రశ్నలు వేయాలో అన్నీ వేశాను. అయితే గోపాలరావు ఎదురుగా మాత్రం ఆ జానకి భర్తను నేనే నని తెలిపోలేదు.

భగ్న హృదయంతో బీచిరోడ్డుమ్మట నడుస్తూ వస్తున్న నా మెదడులో రైళ్లు పరుగెత్తాయి. జరిగిన పొరపాటును ఎలా సరిదిద్దుకోవడమో అర్థం కాలేదు. నీ అందాన్ని చూచి మురిసిపోయాను. నీ గానకళా నైపుణ్యాన్ని చూచి, నీవు నాకు సర్వవిధాలా తగిన సతీమణి వనుకుని ఆనందించాను. నీకు మనసారా నా హృదయాన్ని ఇచ్చాను. అలాంటి నీపై ఇంత క్రిరమైన అపవాదు విన్న నాకు ఏమిచెయ్యడానికీ పాలుపోలేదు. గోపాలరావు ఎందుకబద్ధం ఆడతాడు. పైగా అతను చెప్పిన జానకి వేరేమో అనుకుందికి కూడా ఏ మాత్రం సావకాశంలేదు. కాని నీతో గడిపిన పదిహేను రోజుల్లోనూ నాకు ఏ విధమైన అనుమానమూ కల్గకపోవడంవలన, నీమనసు ప్రశాంతంగా కనుపించడం వలన గోపాలరావు మాటలను నమ్మడానికి మనసొప్పలేదు. తిన్నగా వెళ్లి, ఆ కాలేజి ప్రిన్సిపాల్‌ని కలుసుకొని జరిగిన సంగతంతా తెలుసుకుందామనుకున్నాను. చిన్నతనంలో తెలియక ఏవో పొరపాట్లు చేస్తోంటాం ! అలాంటిదే, నీ పొరపాటుకూడానేమో అనుకున్నాను. కాని 'మరీ దారుణంగా కనుపించే వాళ్ల ప్రవర్తన' అని గోపాలరావు అన్న మాట గుర్తుకు వచ్చేసరికి నీ మీద అసహ్యభావం కలిగింది. తిరిగి నీ ముఖం ఎలా చూడాలో తెలియలేదు. పిచ్చెత్తిన వాడిలా బీచిరోడ్డుమ్మట వస్తున్న నన్ను వెనుక నుండి ఎవరో 'ఏయ్, మిస్టర్ !' అని పిలిచారు. వెనుదిరిగి చూచాను. 'మీతో చిన్న విషయం మాట్లాడాలి ! కొంచెం ఇలా వస్తారా ?' అన్నాడతను మదరాసు నగరంలో ప్రతిరోజూ ఇలాంటి వ్యక్తులొచ్చి, ఏవో తమ కష్టాలన్నీ చెప్పుకొని, బస్ ఛార్జీకి ఒక పావలా ఇమ్మని అడగటం పరిపాటి మూలంగా అలాంటివాడే ఇతడూ అనుకొని వి పించుకోకుండా ముందుకు నడవ బోయాడు.

'ఏయ్ మిస్టర్ ! నేను చెప్పేది మీరు కా వినాలి !' అంటూ కొంచెం పరుషంగా మాట డిన ఆ వ్యక్తివంక ఆశ్చర్యంగా చూచాను.

'మీరు జానకి భర్త సీతాపతికదూ ?' అతడడగడంతో అతడు నేనూహించినలాంటి వ్య కాదని తెలుసుకుని, 'అవును మీకెలా తెలుసు ఇంతకూ మీరెవరు ?' అని ప్రశ్నించాను.

'అదంతా చెప్పడానికి అయిదు నిముష పడుతుంది. కొంచెం ఇలా కూర్చోండి.' అంట నన్నొక బెంచీమీద కూర్చోబెట్టాడు. ధ మైన కంఠంతో చెప్పుకుపోసాగాడు.

'నా పేరు మధుసూదనరావు. మా చెల్లె సీతకూ నాకూ రెండేళ్ళే తేడా ఉండేది. గానకళా పిపాస. మేమిద్దరం ఒకే గురువువద్ద వేర్చుకున్నాం ఇంటర్మీడియట్ వరకు ఒకేక్లాస చదువుకునేవాళ్లం. తెలివితేటల్లో నన్ను మి తుందని అందరూ నన్ను చిన్నబుచ్చేవారు. నా చెల్లె ప్రాణంతో సమంగా చూచుకు



త్వరితంగా భుజించుట లేదా పుష్టికరమైన ఆహారమును అమితంగా భుజించుటవల్ల కడుపు ఉబ్బరం కలుగుతుంది. చాలా కాలంవరకు బాధించకుండా వుండే శీఘ్ర నివారణ కోసం, తక్షణం—సడలించే ఈనో 'ఫ్రూట్ సాల్ట్' సేవించండి! ఈనో యొక్క అసమాన అమ్ల-నిరోధక చర్య మీ కడుపులోని వాయువును త్వరలో సరితూకంగా చక్కబరచి మీ జీర్ణప్రకృతిని కుదురు పరచును. ఈనో మిమ్ములను యథాస్థితిలో ఆరోగ్యంగా వుంచుతుంది.

E/I/P/2/63 TL. R

జానకి డైరీ

ఏ విషయంలోనూ నన్ను వ్యతిరేకించేదికాదు. మా యిద్దర్నీ చూసి, కాలేజీ అంతా మురిసిపోయే వారు. అందరి దృష్టీ ఆమెను కొట్టినట్లు యింది. టైఫాయిడ్ వచ్చి, మతి కోల్పోయింది. పిచ్చిదానిగామారి, ఒకనాటి రాత్రి మా కెవ్వరికీ తెలియకుండగా ఎచ్చటకో పారిపోయింది. ఆమె కోసం ఎంతగానో గాలించాము. ఎక్కడా కనుపించకపోయేసరికి నిస్పృహ చెందాము. నా చెల్లె లేమయిందో, ఎక్కడుందో ఈ నాటికీ తెలియదు. పరీక్షా ఫలితాలువచ్చాయి. మేమిద్దరం ఫస్టు క్లాసులో ప్యాసయ్యామనీ చెప్పారు. నా మనో వ్యధకు అంతులేదు. ఆమెగూర్చి నిద్రాహారాలు లేకుండా మళ్ళీ వెదికాను.

మనోవ్యాకులతతో కృశించిపోయే నన్ను మానాన్న గారు ఓదార్చి, గట్టి ప్రయత్నంతో తిరిగి కాలేజీలో చేర్చారు. భగవదనుగ్రహం వలన ఎలాగో ఆమెను మరచిపోగలిగాను. మేమిద్దరం కలిసి ఇచ్చిన సంగీత కచేరీలు, ఇంకా నాకు గుర్తుకు వస్తుంటాయి. ఒకనాడు క్లాసు పూర్తి కాగానే వరండాలో తిరుగుతున్న నేను దూరం నుండి మా క్లాసువైపే వస్తున్న జానకిని చూచి తడబడ్డాను. నా చెల్లెలు సీతయే తిరిగి వచ్చిందనుకున్నాను. జానకి మున్మూర్తులా సీతను పోలి ఉంది. ఆమె నడకను చూచి, ఊహ నిజమే ననుకున్నాను. కాని ఆమె మా క్లాసు సమీపించేసరికి తెలుసుకున్నాను ఆమె నా చెల్లి కాదని. ప్రతి లక్షణంలోనూ నా చెల్లెల్ని గుర్తుకు తెస్తున్న ఆ అమ్మాయి ఆ నాడే మా క్లాసులో చేరిందని తెలుసుకొని పరమానంద భరితుణ్ణయ్యాను. ఆమెతో స్నేహం చేసుకుందుకు శాయశక్తులా ప్రయత్నించాను. జానకి సంగీత కళాపిపాసి అని తెలిసి ఒకనాడామె వద్దకు వెళ్ళి, సాంస్కృతికోత్సవాలలో మేమిద్దరం కలిసి సంగీత పోటీకి పేరివ్వాలని కోరుకున్నాను. ఆ నాడామెతో పాడుతూ నా చెల్లెల్ని చూచినట్లు భావించాను. నా స్నేహాన్ని జానకి అపార్థం చేసుకోబోయింది. ఒకనాటి ప్రభాత సమయంలో నేను గానం చేస్తుండగా ఒంటరిగా వచ్చి నా ప్రక్కన కూర్చుని, నన్ను తన జీవితాధారంగా చేసుకోవాలని ఆమె కోరుకున్నట్లు చెప్పింది.

"ఆశ్చర్య చకితుడనై, బాధపడిన మనస్సుతో వెంటనే అక్కడ నుండిడి లేచి, ఆ నాటి సాయంత్రం పార్కులో కలుసుకోమని ముభావంగా చెప్పి హాస్టలుకు వెళ్ళిపోయాను. ఆ నాటి సాయంత్రం, పార్కులో నా మనోభావాన్ని విని నిశ్చేష్టురాలయిన జానకి ఏడుస్తూ వెళ్ళిపోయింది. మళ్ళీ మేమిద్దరం ఎన్నడూ కలువనేలేదు. అంతవరకూ మేము చనువుగా ప్రవర్తించడం చూచి, కొందరు కాలేజి విద్యార్థులు అసూయతో మా ఇద్దరిపై లేనిపోని విషయాలెన్నో కాలేజీ గోడల నిండా వ్రాశారు. ఉదయం లేస్తూనే ఆ వ్రాతలు చూచి అసహ్యించుకొని ఆ నాటి నుండీ కాలేజీకి స్వస్తి చెప్పాను. ఒకనాడామెకు ఒక ఉత్తరం వ్రాస్తూ నేనెప్పుడూ ఆమె క్షేమాన్నే కోరతాననీ, ఆమె జీవితం సుఖవంతం చేయడానికి శాయశక్తులా పాటు బడతాననీ, ఆమె ఆనందమయి

సంసార జీవితం గడుపుతోందని వినేదాకా నా మనసుకు శాంతి యుండదని, ధైర్యంతో పట్టు సంపాదించుకోమని హితబోధ చేశాను.

మొన్న మొన్ననే ఆమె నుండి ఒక లేఖ నందుకున్నాను. 'అన్నయ్యా!' అంటూ ముచ్చటగా నన్ను సంబోధించిన ఆ ఉత్తరం ద్వారా మీ మంచితనాన్ని, మీ ఉద్యోగాన్ని, మీ ఆశయాలనూ తెలుసుకొని మురిసిపోయాను. అంటూ నీవు వ్రాసిన ఉత్తరం నా చేతులో ఉంచాడు.

మధ్యాహ్నం హోటల్లో, మీకూ మీ స్నేహితునికీ మధ్య సంభాషణ వినే అవకాశం లభించింది. మీ ముఖకవళికలను మీ ఎదురుగానే కూర్చుని చూచాను. బహుశా మీరు నన్ను గమనించి ఉండరు. మీ హృదయంలో చెలరేగే కలవరం నాకు తెలుసు. ఆమెను నేనే విధంగా తలంచలేదు. దైవ సాక్షిగా మీకీ విషయం చెప్తున్నాను. దయయుంచి నన్ను నమ్మండి. సత్యం, ధర్మం ఈ రెండింటి విలువ పూర్తిగా తెలిసిన మీరు నా వాక్యాలలో సత్యాన్ని కనుగొంటారని విశ్వసిస్తున్నాను. ఆమె సౌఖ్యమే నా జీవిత లక్ష్యం. సున్నితమైన హృదయాన్ని పువ్వులలో పెట్టి పెంచుకోవాలన్నా, అనవసరపు అనుమానాలతో ఆమెను బాధించాలన్నా, మీ చేతుల్లోనే ఉంది. ఆమె తెలియక చేయబోయిన పొరపాటును క్షమించి కరుణతో ఏలుకుంటే పోయిన చెల్లిని ఒక్కసారిగా మరచి నా మనసులోని శాశ్వత వ్యథను పోగొట్టుకుంటాను. విద్యావంతులయిన మీరు నా కోర్కెను తీర్చమని ఇంకోసారి ప్రతిమాలుకుంటున్నాను.''

అతని కంఠం అటుపైన మాట్లాడలేక పోయింది. అతని కళ్ల వెంబడి నీళ్లు జలజలా రాలాయి. అప్రయత్నంగా నా నోరు పలికింది.

"మీమీద నాకు పూర్ణ విశ్వాసం ఉంది. జానకి ఎప్పుడూ నాకు జానకే!"

"ధన్యుడను సీతాపతీ! నిష్కల్మష మయిన మీ హృదయానికి ఇవే నా జోహార్లు!" అంటూ అతనానందంతో వెళ్లిపోయాడు.

తేలికబడిన హృదయంతో ఇంటికి వచ్చేసరికి నీవు నాకు ఆహ్లాదకరంగా స్వాగత మిచ్చావు. ఆనాడతనికి నేనిచ్చిన వాగ్దానాన్ని నీకింతవరకు చెప్పక పోయినా, చెల్లించుకుంటూ వచ్చాను. ఒకనాడు నీవింట్లో లేని సమయంలో పొరపాటున నీ డైరీ నా కంట బడింది. ఇష్టం లేకపోయినా పూర్తిగా చదివేశాను. మధుసూదనరావుమీద పూర్తి నమ్మకం కలిగింది. నీ డైరీ మళ్లీ నా కంటబడకూడదనుకున్నాను. అది నా కంట బడినట్లు నీకు తెలియకూడదనుకున్నాను. కాని ఈ నాడు జరిగిన ఈ పొరపాటువలన నీ హృదయాన్నెంతో క్షోభింపజేశాను. నన్ను క్షమించానని నీవు చెప్పేదాకా నా మనసు శాంతించదు. నన్ను క్షమించినట్లయితే నీ వీణను ప్రయోగించు. అప్పుడే నీ దగ్గరకు రాగలుతాను.''

జానకి హృదయం ఆనందంతో పొంగి పోయింది. సీతాపతి ఎంత మహానుభావుడో గదా అని మనసులో మురిసి పోయింది.

ఆమె వ్రాసిన ఉత్తరం సీతాపతికి క్రొత్తగా కనుపించలేదు. జరిగిన విషయాన్ని దాచి పుచ్చకుండా ఈ నాటికి జానకి వ్యక్తపరచినందుకు సంతోషించాడు. 'సత్యమే వజయతే!' అని వ్రాసిన ఆమె మాటలతని హృదయంలోని లోతుల నందుకున్నాయి. కిటికీలో నుండి బయటకు చూచాడు చందమామ వెండి వర్షం కురిపిస్తున్నాడు. వెనుకనుండి వీణ మ్రోగింది. తన్మయుడైన సీతాపతి తన దృష్టిని చందమామపై నుండి మరల్చి వెనుదిరిగి చూచాడు. కిటికీ ప్రక్క కూర్చున్న జానకి దేహంపై కలువరేని కిరణాలు ప్రకాశిస్తున్నాయి. పిల్లవాయువుల ప్రభావంతో ఆమె ముంగురులు సంతోషంగా ఊగుతున్నాయి. సహజంగా రూపవతి అయిన ఆమె, ఆ రంగు కిరణాల మధ్య ఒక దేవతా స్వరూపంలా కనుపించింది. చప్పుడు కాకుండావెళ్లి వెనుకనుండి ఆమె చేతులు పట్టుకున్నాడు. వీణ నాపుచేసి, జానకి అతని హృదయంపై వాలింది. ★

కొలంబా

20వ పేజీ తరువాయి

పోవాలట. ఇంకా ఎక్కువ రాసేందుకు వ్యవధిలేదు. కొలంబాగారిని కొంచెం 'బుచ్చియో' చేసి పెట్టమని అడగటానికి సాహసిస్తున్నాను. ఆవిడకి నా శుభాకాంక్షలు అందచెయ్యండి. ఆవిడ బాకు నాకు చాలా ఉపయోగంగా ఉంది—నే చదువుతున్న నవల పేజీలు చింపటానికి బాగా పనికివస్తోంది. అయితే ఈ వినియోగం చాలా నీచంగా కన్పిస్తోందనే భయం కూడా ఉంది!

మా నాన్నగారు అడిగినట్లు రాయమన్నారు. 'గ్రామాధికారి మాటలు వినండి. మంచివాడిలాగ ఉన్నాడు. మీకోసం కష్టపడటానికి కూడా సిద్ధంగా ఉన్నాడనిపిస్తుంది.'

ఇలాగే మరికొంత వ్రాసి ఉంది. మిస్ లిడియా తన లేఖ ఇలా ముగించింది.

'ఇప్పటికి నాలుగు పేజీలు రాశాను చూశారుగా! నాకే విసుగు పుడుతోంది. అందుకనే మీరు నాకు ఉత్తరం రాసినట్లయితే పెద్దది రాయటానికి అనుమతి ఇస్తున్నాను.

ఇంతవరకూ మీరు క్షేమంగా పియత్ర నెరా-భవంతి చేరినట్లు కబురు రాలేదేమా అని ఆశ్చర్యపడుతున్నాను.

లిడియా.'

'చివరిమాట — గ్రామాధికారి చెప్పినట్లు చెయ్యమన్నాను. మీరు అలా చేసి నాకు సంతోషం కలిగిస్తారని ఎదురు చూస్తున్నాను.'—

ఆరోన్ ఈ ఉత్తరం మూడు నాలుగు సార్లు చదివాడు. ఒక్కొక్కసారీ అతని భావపరంపర లెక్కలేనన్ని విధాలుగా పోయాయి. ఎన్నో వ్యాఖ్యలు చేసుకున్నాడు. తర్వాత ఒక దీర్ఘమయిన సమాధానం తయారుచేశాడు. అది సవెరియాకి ఇచ్చి, గ్రామంలో అదే రాత్రి అజాచ్చియోకి బయలుదేరి వెడుతున్న ఒక వ్యక్తి ద్వారా పంపమన్నాడు. మిస్ లిడియా లేఖ అతని మనస్సుని బాగా మార్చివేసింది. ఇప్పుడు చాలా ఉల్లాసంగా ఉంది అతనికి. తన చెల్లెలు కనిపిస్తుందేమోనని కొంత సేపు కాచుకుని చూశాడు. ఆమె ఎంతకీ క్రిందికి దిగి రాకపోయేసరికి తన గదికి వెళ్లిపోయి పడుకున్నాడు. ఎంత కాలంనుంచో ఉన్న గుండె బరువు తగ్గిపోయినట్లయింది.

చిలినాకి రహస్యంగా ఏదో చెప్పి పంపింది కొలంబా. తను ఏవేవో కాగితాలు చదువుతూ చాలా సేపు మేలుకునే ఉండిపోయింది. తెల్లవారటానికి కొంచెం కాలం మిగిలి ఉండగా ఆమె కిటికీమీద ఎవరో చిన్న చిన్నగా రాళ్లు విసిరిన శబ్దాలు వి
పించాయి; కొలంబా లేచి క్రి
తోటలోకి వెళ్లింది. వెనక వైపు ఉన్న ఒక తలుపు తెరిచింది. లోలికి ఇద్దరు మగవారు వచ్చా
చూడటానికి కొంచెం అనవ
గానే ఉన్నారు. అన్నిటికన ముందు ఆమె వారి భోజనం సంవిచారించి ఏర్పాటు చేసి వీరెవరో త్వరలోనే మనకి స్తుంది...

(ఇంకా ష